# Visit of External Affairs Minister to Maldives and Sri Lanka (March 26-30, 2022)

March 26, 2022

## విదేశీ వ్యవహారాల మంత్రి మాల్దీవులు మరియు శ్రీలంక పర్యటన (మార్చి 26-30, 2022)

మార్చి 26, 2022

1. మాల్దీవుల విదేశీ వ్యవహారాల మంత్రి గౌరవనీయ శ్రీ అబ్దుల్లా షాహిద్ మరియు శ్రీలంక విదేశాంగ మంత్రి ప్రొఫెసర్ జి.ఎల్. పీరిస్ ఆహ్వానాల మేరకు, విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ 2022 మార్చి 26-30 తేదీల్లో మాల్దీవులు మరియు శ్రీలంకలో అధికారిక పర్యటన జరపనున్నారు.

2. మాల్దీవులలోని అడ్డూ నగరాన్ని (మార్చి 26-27) ఈఏఎం సందర్శిస్తారు, ఈ సందర్భంగా ఈఏఎం మాల్దీవుల అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ ఇబ్రహీమ్ మహమ్మద్ సోలిహ్‌ను కలుసుకుంటారు అలాగే విదేశాంగ మంత్రి అబ్దుల్లా షాహిద్‌తో చర్చలు జరుపుతారు. ద్వైపాక్షిక అభివృద్ధి సహకారానికి సంబంధించిన పలు ఒప్పందాలపై ఈఏఎం పర్యటన సందర్భంగా సంతకాలు జరిగే అవకాశం ఉంది, అలాగే మాల్దీవుల సామాజిక-ఆర్థిక అభివృద్ధి మరియు భద్రతను పెంచేందుకు దోహదం చేసే భారత తోడ్పాటుతో చేపట్టిన అనేక కీలక ప్రాజెక్టుల ప్రారంభోత్సవం/అప్పగించడం మరియు మొదలు పెట్టడం కూడా జరుగుతాయి.

3. శ్రీలంక ఆర్థిక శాఖ మంత్రి గౌరవనీయ శ్రీ బాసిల్ రాజపక్సే 2021 డిసెంబర్‌లో అలాగే ఈ నెల ఆరంభంలో, అదేవిధంగా 2022 ఫిబ్రవరిలో శ్రీలంక విదేశాంగ మంత్రి ప్రొఫెసర్ జి.ఎల్. పీరిస్ జరిపిన పర్యటనలకు కొనసాగింపుగా, ఈఏఎం తన పర్యటన (మార్చి 28-30)ను చేపడుతున్నారు. ఈఏఎం జరపనున్న ద్వైపాక్షిక సమావేశాలు మరియు చర్చలు అనేవి భారత్‌లో శ్రీలంకకు ఇస్తున్న ప్రాధాన్యతను చాటిచెబుతాయి.

4. శ్రీలంకలో ఈఏఎం, 2022 మార్చి 29న కొలంబోలో జరగనున్న బిమ్స్‌టెక్ (BIMSTEC) మంత్రుల సమావేశంలో కూడా పాల్గొంటారు.

5. హిందూ మహాసముద్ర ప్రాంతంలో మాల్దీవులు అలాగే శ్రీలంక రెండూ కూడా భారత్‌కు కీలకమైన సముద్ర పొరుగు దేశాలుగా నిలుస్తున్నాయి అలాగే ప్రధాన మంత్రి 'సాగర్' మరియు 'పొరుగు దేశాలకు తొలి ప్రాధాన్యం' విజన్‌లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయి. మాల్దీవులు మరియు శ్రీలంకతో భారత్ తన సన్నిహితమైన ఇంకా స్నేహపూర్వకమైన సంబంధాలకు ఇస్తున్న ప్రాధాన్యతకు ఈఏఎం పర్యటన నిదర్శనంగా నిలుస్తోంది.

**న్యూఢిల్లీ**
**మార్చి 26, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.